పెద్దకథ



# ప్రేమలో ప్రమాదం

ఇచ్ఛాపురపు రామచంద్రం

గోపాలానికి— కథ వ్రాయాలని ఉంది.

అతని మనస్సు కథ వ్రాయాలని అమితంగా ఉత్సాహ పడుతోంది. ఉద్రేకం ఉరకలు వేస్తోందతనిలో.

కాని— ఎలా?

కథ వ్రాయడం ఘనకార్యం కాదని గోపాలానికి తెలుసు. కథ వ్రాస్తే అచ్చు కాదేమో అన్న అనుమానం అణుమాత్రమయినా అతనిలో లేదు. రెండేళ్ళక్రిందటి వరకూ గోపాలం విరివిగా కథలు వ్రాశాడు. వివిధ పత్రికలలోనూ అవి ప్రచురింపబడుతూ ఉండేవి. ఆ రోజుల్లో— విధిగా వారానికో కథ వచ్చేది గోపాలానిది.

అతని కథలకోసం పత్రికలే ఎదురు చూసేవి.

పాఠకులు — గోపాలానికి ప్రేమకథల స్పెషలిస్టనే బిరుదుకూడా ప్రసాదించారు ఉత్తరాల శీర్షికలో. అమ్మాయిలు కూడా— ప్రేమకథ వ్రాస్తే గోపాలమే వ్రాయాలని సర్టిఫికేటు యిచ్చేవారా రోజుల్లో.

కథకుడిగా అప్రతిష్ఠుడైన గోపాలం ఏడాదినుంచి అచ్చులో కనపడటం మానేశాడు. హటాత్తుగా పత్రికలలోంచి అంతర్ధానమైపోయాడు. పత్రికలూ, పాఠకులూ పెట్టుకున్న అప్లికేషన్లూ, అభ్యర్థన లేఖలూ—అన్నిటినీ కాదనేశాడు. ఇదంతా నిజమే. అవగింజంత అయినా అబద్ధం లేదిందులో.

గోపాలం కథలు రాయడం మానెయ్యడానికి వెనుక చాలా చిత్రమైన కథ

ఉంది. నాటకంలో అంతర్నాటకానికున్నంత ప్రాముఖ్యం ఉంది దానికి. అదో అందమైన కథ.

ఈ క్షణంలో అంతరసవత్తరమయిన కథ చెప్పడానికి అనువైన పరిస్థితిలో లేడు గోపాలం.

అతను గతం తలుచుకుంటూ పశ్చాత్తాప పడుతున్నాడు.

పశ్చాత్తాపడుతూ కారు డ్రైవ్ చేస్తున్నాడు.

అసలే అది చాలా బిజీరోడ్డు. అటువంటి రోడ్డుమీద — ఆలోచిస్తూ నడవడమే అపరాధం. ఆలోచిస్తూ కారు డ్రైవ్‌చేస్తే ఎన్ని యాక్సిడెంట్లవుతాయో? కథకుడైన గోపాలాన్ని తనకథ చెప్పమని బలవంతంచేసి అతని దృష్టిని మనవేపు లక్కుని అతన్ని యాక్సిడెంటు పాలుచేయడం నాకెంతమాత్రమూ యిష్టం లేదు. నేను చాలా సున్నితమైన మనిషిని. కథలో పాత్రలనయినా జీవితం అనుభవించవలసిన దశలో చంపెయ్యడం నా కెంతమాత్రమూ యిష్టం ఉండదు. పాత్రలను చంపేస్తే యిక కథేమిటి? పాత్రలనూ, పాఠకులనూ చంపేద్దామన్న దురుద్దేశం నాకేకోశానా లేదు కనుక—యిప్పుడు గోపాలం చేత మాట్లాడించను.

అదీకాక—అది గోపాలం స్వంతకథ.

కథ రాయడం వేరు. కథ చెప్పడం వేరు.

విలియమ్ హాజలిట్ అన్నట్లు ఏమనిషికయినా అతి కష్టమయిన—క్లిష్టమయిన వ్యవహారం ఏమిటంటే తనగురించి తాను చెప్పుకోడం. గోపాలం స్వంతకథలో రసం ఉంది. రసికత ఉంది. అటువంటి కథను చెప్పమని మాటిగా అడిగెయ్యడం మనకీ సరసంగా ఉండదు. కథలు రాయడం మానేసినంతమాత్రాన కథకుడి వేషాలింకా గోపాలంలో పోలేదు. ఈ కథ పూర్తయ్యేలోపల ఎప్పుడో ఒకప్పుడు గోపాలం ఫ్లాష్ బ్యాక్‌లోకీ, మెలోడ్రామాలోకీ, సోలోలోకీ వెళ్ళకుండా ఉండడు. అప్పుడు మనం అతని కథను గ్రహిద్దాం. అసలు—కథ ఉత్సాహకరంగా ఉండాలంటే—కథ చెప్పబడకూడదు. సూచించబడాలంతే.

మరొక్క విషయం...గోపాలం ఆకథ చెప్పేందుకు శ్యామల పర్మిషన్ తీసుకోవాలి. ఆ రసభరితమయిన కథలో శ్యామలదే ముఖ్యమయిన పాత్ర. అందుచేత గోపాలం మరొకళ్లకి ఆ కథ చెప్పాలంటే శ్యామల పర్మిషను తీసుకోవాలి. శ్యామల అనుమతిస్తుందన్న ఆశ అతితక్కువ. అందుచేత ఆ కథ అలా ఉంచండి.

రేపటికి — కథరాసి ఏడాది!

నిట్టూర్చాడు గోపాలం.

రేపటికి — పెళ్ళయి రెండేళ్ళు!!

హటాత్తుగా జ్ఞాపకం వచ్చిందతనికి.

ఏం చెయ్యాలా అని ఆలోచనలో పడ్డాడు.

కారు — ఆటోమేటిక్‌గా స్లో అయింది.

సంవత్సరంపాటు ఒక్కకథకూడా వ్రాయలేదు!

నిరుత్సాహకరమయిన నిజం అది.

రేపు—రెండవ యానివర్సరీ. శ్యామల తనదై రేపటికి సరిగ్గా రెండేళ్లు!! గోపాలం పెదవులమీద మధురమైన మందహాసం నర్తించింది.

అంతలోనే—చిన్న ప్రశ్న.

వివాహంతో — శ్యామల తనదైందా? తను శ్యామల పరమయ్యాడా? తడబడ్డాడు గోపాలం.

ఆ ప్రశ్నకు సమాధానం — నిజమైన సమాధానం అతనికెందుకో అంత ఉత్సాహం గొల్పలేదు. తృప్తి నివ్వలేదు.

కథకుడు కనుక గోపాలం తనను తాను గెల్చుకుందుకు (ఆత్మవంచన!) ఆలోచనా కోణం మార్చాడు.

ఆదర్శ వివాహం — ప్రేమవివాహానికి మరోపేరు.

వివాహంలో — ఎవరు ఎవరివారయ్యారన్న ఆలోచనా దృక్పథం అతి సంకుచితమైనది. హేయమైన దృక్పథం అది. దంపతులిద్దరూ ఒకటి. అదే సవ్యమైన ఆలోచన. వివాహం— ఒకరిని మరొకరి సొంతంగా ముద్రవేసేటందు కెంతమాత్రమూ కాదు. ఇద్దరినీ ఒకరిగా ముద్రవేసేందుకు మాత్రమే.

శ్యామలా తనూ ప్రేమించుకుని— ఆదర్శంగా వివాహం చేసుకున్నారు కనుక...

అంతలోనే హంసపాదు వచ్చింది గోపాలం తృప్తికరమైన ఆలోచనలకి. తప్పనిసరిగా అతను ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్లవలసి వచ్చింది. (పాఠకమహాశయా! జాగ్రత్తగా ఫాలో అవు. ఇక్కడ నీకొక ప్రేమకథ దొరికి తీరుతుంది.)

గోపాలం ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్లేముందు—కారాపి— తను కారులోనే కూర్చుని సిగరెట్ అంటించాడు. పార్కుచేసిన కారుకి ప్రమాదాలు జరగవు. ఎప్పుడేనా జరిగినా మరీ అన్నే పెద్ద గాయాలు గట్రా తగిలి ప్రాణాలుపోవు—కేవలం కథలకోసమో, సినిమాలకోసమో అయితే తప్ప.

*

గోపాలం ఉధృతంగా కథలు వ్రాస్తున్న బంగారు రోజులవి. బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్‌గా అతను ఉద్యోగంకోసం ప్రయత్నించి ప్రయత్నించి అలసిపోయాడు. ఇక జీవితంలో తనకి ఉద్యోగప్రాప్తి లేదని గట్టిగా తీర్మానం చేసుకున్నాక నిజంగా అతని మనసు తేలికపడింది.

ఆశ — మనిషిని జీవింపజేస్తుందనేది కొంతవరకూ నిజమేకావచ్చు. కాని గోపాలం విషయంలో ఆశకంటే నిరాశే ఎక్కువ సుఖమిచ్చింది.

డిగ్రీ పట్టుకుని—ఉద్యోగంకోసం ఆశగా ఆఫీసులచుట్టూ అప్లికేషన్లు పట్టుకు తిరిగిన రెండేళ్లు గోపాలం క్షణం సుఖపడలేకపోయాడు. ఒక్కరాత్రీ సరిగ్గా నిద్రపోలేకపోయాడు. పడుకుంటే చాలు—పీడకలలు. పాడు కలలు.

ఉద్యోగానికి రమ్మని పిలిచినట్లు— తీరా వెళ్లేసరికి—వాళ్లు సర్టిఫికేట్లడగడం— తన జేబులోని సర్టిఫికేట్లు గల్లంతయిపోయి— తెల్ల మొహంవెయ్యడం, వాళ్లు ప్యూన్‌చేత గెంటించెయ్యడం.

మరొక కల...గోపాలం అన్నం తింటున్నాడు. అర్జంటుగా ఇంటర్వ్యూకి రమ్మని వర్తమానం. తను చెయ్యి కడుక్కుని పరుగెత్తేంతలో—ఆలస్యానికి ఆగ్రహించి అధికారి తనను లెంపకాయ కొట్టేశాడు, ఇన్సల్ట్‌చేసి అవతలకి గెంటేసాడు.

విచిత్రమయినకల ఏమిటంటే—ఎల్. డి. పోస్టుకు అప్లికేషను పెట్టాడు గోపాలం. ఇంటర్వ్యూకి పిలిచారు.

టిప్‌టాప్‌గా తయారై వెళ్లాడు.

ఛాంబరులో గోపాలం అడుగుపెట్టేసరికి అంతలావు ఆఫీసరూ తన కుర్చీ అతనికిచ్చేశాడు. అతను నేలమీద—గోపాలం పాదాల దగ్గర కూర్చుని ఇంటర్వ్యూ ప్రారంభించబోయాడు.

ఫోటో ఆఫీసరు ప్లేటులో గులాబీ

ఫోటోలూ కలకత్తా రసగుల్లాలూ తెచ్చి అందించాడు గోపాలానికి. ఆ ఫోటో ఆఫీసరు ఒకప్పటి ఇండియా కాఫీహౌస్‌లో షేక్స్‌పియర్‌లాగా రాజరికం వెళ్లబోసే డ్రెస్సులో ఉన్నాడు.

గోపాలం ప్లేటు ఖాళీచేసేసరికి — బడా ఆఫీసరే స్వయంగా టేబుల్ క్లీన్‌చేశాడు.

'గోపాలం ది గ్రేట్! ఇంటర్వ్యూ ప్రారంభిద్దామా?'

'ఓ.కె—' తల పంకించాడు హుందాగా.

'నీకు యీతవచ్చునా?'

'రాదు. అయినా యీత దేనికి?'

'పక్షిలా ఎగరగలవా?'

'నాతరం కాదు.'

'ఆల్‌రైట్. నిన్ను ప్రధానమంత్రిగా అపాయింట్ చేస్తున్నాను.'

'ఇంపాసిబుల్, ప్రధానమంత్రి అపాయింట్ అవడు. ఎలక్టవుతాడు'

'పూర్ ఫెలో! గెటౌట్. నీకు గుమాస్తా పనికూడా యివ్వను. ప్రైమినిస్టరు వద్దన్ననాడికి గుమాస్తా పోస్టుమాత్రం దేనికి? యు ఆర్ ఏ యూజ్‌లెస్ ఫెలో.'

# ప్రేమలో ప్రమాదం

గోపాలానికి కలతతో ఏడుపూ మెలకువా వచ్చేసేవి. కలల నిద్రా కలతనిద్రా అయిపోయేది.

కలలోనే రాని ఉద్యోగం నిజంగా మాత్రం వస్తుందా అని ప్రశ్నించుకున్నాడు. రాదు— అని తనకు తానే సమాధానం చెప్పేసుకున్నాడు.

కూలిపని చేసుకుని అయినా బ్రతుకు తాను కాని ఉద్యోగ ప్రయత్నం మాత్రం యిక చెయ్యను—అని నిశ్చయం చేసుకున్నాడు.

ఆ నిర్ణయానికి వచ్చాక అతని మనసు తేలికపడింది.

స్వేచ్ఛగా రోడ్లు సర్వే చెయ్యసాగాడు. తినేతిండి వంటపట్టి సాగింది.

కంటికి నిద్రపట్టడం ప్రారంభించింది. గోపాలానికి నా అన్నవాళ్ళెవరూ లేరు.

ఓ యిల్లుమాత్రం స్థిరపడింది.

ఓగదిలో తానుండి మిగిలిన భాగాన్ని అద్దెకిచ్చేశాడు.

గోపాలం — ఆ యిల్లు ఉన్నంతకాలం కూలిపనికి పోనవసరం ఉండదు. పట్నంలో యిల్లు కనుక — అద్దె బాగానే వస్తుంది. కష్టంగా గడుపుకుంటే అద్దెతో బాగానే బ్రతకవచ్చు.

గోపాలానికి జేమ్స్‌బాండ్ పిక్చర్లంటే యిష్టం.

పెర్రిమాసన్ నవలలంటే పిచ్చి.

తెలుగు పత్రికలలో ప్రేమ కథలంటే చెవికోసుకుంటాడు.

రాయగా రాయగా కరణం అవుతాడో అవడోకానీ — చదవగా చదవగా రచయిత అయిపోయాడు గోపాలం.

జేమ్స్‌బాండ్ పిక్చర్లో ఓ బ్లాండ్ గోపాలాన్ని ఆకర్షించింది. ఎందుకో అతనికే తెలియలేదు కానీ — గోపాలానికా అమ్మాయి మాత్రం తెగనచ్చింది. భుజాలవరకూ కత్తిరించిన జుత్తు... నగ్నంగా కనిపించనున్న భుజాలూ, మోకాళ్ళపైకి వస్త్రాలూ.

ఆ అమ్మాయి — సెకండ్ షో చూసి వచ్చి నిద్రపోయిన గోపాలం కలనిండా ఉపరించేసుకుంది.

ఆ కలలనిండా ప్రేమ... ప్రేమ... ప్రేమ...

ఆ స్వీట్ డ్రీమ్స్‌ని మరచిపోకుండా ఉండేందుకు డైరీ రాయడం ప్రారంభించాడు.

డైరీ వ్రాసుకుంటున్న గోపాలాన్ని ఓనాడు ఓమిత్రుడు హఠాత్తుగా అడిగేశాడు.

'కథలు వ్రాస్తున్నావేమిటోయ్ గోపాలం?'

తుళ్ళిపడి — తేరుకుని — నవ్వేశాడు గోపాలం.

ఓ కాఫీ యిప్పించి స్నేహితుణ్ని పంపేసి స్వగతంలో ప్రశ్నించుకున్నాడు.

'అవును గోపాలం...నువ్వు కథలెందుకు రాయకూడదూ?'

'పోదూ మరీని... నేను కథలు రాయడమేమిటి? నా ముఖం...'

'నీ ముఖానికేం? ముచ్చటగా ఉంటుంది. అయినా— కథ రాసేవాళ్ళ ముఖం యిలా ఉండాలని నియమమూ లేదే?'

'అది కాదు...'

'సిగ్గుపడకు గోపాలం. నువ్వు కథ

## ముల్కీ

ముల్కీ! నిన్ను తలంచిన
ఢిల్లీలో మాటవాల్చు డి గ్రేట్ దాకా
ఒళ్ళు వేడెక్కు, పెద్దల
తల్లడిల్లన్నేయు నీకు తగునా ముల్కీ!

వంటిల్లు దప్ప వేరొక
తంటాయున భీతిజెంది తప్పుకొనే, నా
ల్గంటలును గుండెలు దీసిన
ఒంటరిగా యుగుట నీదు భాగ్యము
ముల్కీ!

జోరా యని ప్రజలముకొన
హోరాహోర్ధాను బంధ్న, ఆగ, విమానాల్
పైరోద్రోముల వచ్చిన
దారిని బట్టినవి నీదు దయచే ముల్కీ!

నిమ్మత్యేర్ కొందరు నిను
నమ్మినయున వమ్మై, వారినే మరక ప్రజల్
అమ్మన్న, రాక నీ చర
ణమ్ములబడి యుంద్రే విశ్వ నములును
ముల్కీ!

ముల్కీకి సంప్రదింపులు
కల్గోష్ఠులుంటు క్షేమ నెమ్ముట పల్కి
వెళ్ళుట, వచ్చుట యనవే
వళ్ళ గదా ఆంధ్ర మంత్రివర్యులు,
ముల్కీ!

దుష్టులు, సవరేటిస్టులు
దుష్టులు యని జూడకుండ, ధోరణివారి, న
గెస్టుల జేయుచు, నావా
కష్టంబు బెట్టినావు గాదా ముల్కీ.

పి ఆర్ పి తోటి యువకులు
పోరాటములోన పొంగి పొరలిన, రుధిర
ధారల తడిసెను ధారుణి
ఘోరాఘముని మూటగట్టి కొనవో
ముల్కీ!

గోరీ మండి నిజాముడు
జారీ చేయించినట్టి శాసనమని నిన్
నోరార దిట్టి, కీర్తి
శాగార్యము పెలయు నీకు తథ్యము
ముల్కీ!

— కోట రాధాకృష్ణమూర్తి

్రాయొచ్చు. నామాట విను ఈ రోజుల్లో ప్రతివాడు కథ(లు వ్రాస్తూనే ఉన్నాడు.'

'నాకేం వచ్చునని?'

'నీకు రానిదేమిటని? అక్షరాలు రాయగలవు. చాలు. నీ కలలని డైరీలో రాయడం మానేసి తెల్ల కాగితాలమీద రాసి పత్రికలకు పంపు...'

'పత్రికలకా! కలలా!!' ఆశ్చర్యపోయాడు.

'పత్రికలోపడితే కల అయినా కథ కాగలదు.'

'నా కలలు కథలు కాగలవా?'

'ట్రై యువర్ లక్ మై డియర్, క
లకు అట్టే పెట్టుబడి పెట్టనవసరంలేదులే
కొంచెం తెల్ల కాగితాలూ — కలమూ .. నీకెలాగా టైము ఫ్రీయే.'




# సూపర్ సర్ఫ్‌తో ఒక్కసారి ఉతికితే ఏ ఇతర ఉతికే పౌడర్‌కన్నా ఎక్కువ తెల్లదనం ఇస్తుంది.

సూపర్ సర్ఫ్ అమితంగా శుభ్రపరుస్తుంది,
దాగియున్న మురికిని కూడ నిర్మూలించి
చూపరులకు అసూయ కలిగేటంత తెల్లదనాన్ని
మీ బట్టలకు ఇస్తుంది. ఆశ్చర్యం లేదు.
సూపర్ సర్ఫ్ భారతదేశమందు ప్రముఖ బ్రాండ్.

**సూపర్ సర్ఫ్ అన్నిటికంటే అతి తెల్లగా ఉతుకుతుంది**

(మరే ఇతర తెలుపు చేసే పౌడర్‌నూ పోల్చక్కర్లేదు.)

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-SU. 116-140 TL

'కాను—'

'కథ రాస్తావు కదూ?'

'కల రాస్తాను'

'పత్రిక్కి పంపుతావ్ కదూ?'

'ఊఁ'

అంతరాత్మకి చేసిన వాగ్దానాన్ని నెరవేర్చ కొందు కయిదు రోజులు పట్టింది. కలని పేర్చితే—కథలా తయారయింది.

పత్రికకి పోస్టుచేసేశాడు ఆలస్యంచేస్తే మనసు మారిపోతుందేమో అని. అనుకున్న విషయాలు సాధారణంగా జరగవు అనుకోని విషయాలు ఆశ్చర్యంగా జరుగుతాయ్.

గోపాలం కథ పత్రికలో పడింది! అంతే కాదు. పదిరోజులు తిరక్కుండా పారితోషికం వచ్చింది.

కీటకు తెలిసిపోయిందనుకుని పొంగిపోయాడు అతని ఆలోచనలూ జీవితమూ కొత్త మలుపు తిరిగాయి.

కలలు కనడం — వాటిని కథలుగా రాయడం.

గోపాలం కథల కాటేజిండస్ట్రీ పెట్టేశాడు.

గోపాలానికి జీవితం గురించి దాదాపు ఏమీ తెలియదు. అంతా స్వప్న ప్రపంచం. అందుకే అతని కథలు మామూలు పేరకులకు ముచ్చటగా నచ్చసాగాయి. ఫోటోలో పేడకుప్పకూడా అందంగా కనిపిస్తుంది. వాస్తవంకంటె ఊహే మనిషిని ఊరిస్తుంది.

యౌవనంలో అడుగుపెట్టిన గోపాలానికి ప్రపంచం యావత్తూ ప్రేమమయంగా సాక్షాత్కరించడంలో అసహజమేమీ లేదు. ఆ వయస్సు అటువంటిది. ప్రేమ అనేది జీవితానికి పర్యాయపదం అనేనుకునే వయసు గోపాలానిది.

గోపాలం రొటీన్ మార్చేశాడు.

అందమైన అమ్మాయి కనిపించేవరకూ రోడ్లమీద తిరగడం—కనిపించాక యింటికి వచ్చి కళ్ళు మూసుకుని కలలు కనడం—తరువాత ఆ కలలని కథలుగా తర్జుమా చేయడం.

కథలమీద కొంచెం కిట్టుబాటు అవడం ప్రారంభించింది. వ్యవహారం లాభసాటిగానే కనిపించసాగింది నిరుద్యోగి జీవితంలో అమాత్రం అర్జన ఆనందాన్నిస్తుంది.

'పూవూ—తావీ' అన్న ప్రేమకథ హిట్టయింది. ఆ కథ ఎంత పాప్యులర్ అయిందంటే— కాలేజీ అమ్మాయిలూ అబ్బాయిలూ పత్రికకి —అటువంటి కథలే అస్తమానూ వేస్తూండాలని ఉత్తరాల పరంపరలు కురిపించారు. గోపాలానికి పర్సనల్ లెటర్స్ తెప్పించిందా కథ. అంతవరకూ ఆర్డినరీ రైటరుమాత్రమే అయిన గోపాలం ఒక్కసారిగా పాపులర్ ప్రేమ రచయిత ఐపోయాడు.

# ప్రేమలో ప్రమాదం

ఆకథ చదివే— శ్యామల చాలా ఇంప్రెస్ అయిపోయింది,

ఆ సాయంత్రం ... ముందర గదిలో కూర్చుని రాయబోయే కథకోసం పగటికలలు కంటున్నాడు గోపాలం.

కిటికీ అవతల గాజుల గలగలలు.

ఆశ్చర్యంగా చూశాడు గోపాలం.

అమ్మాయిలు నలుగురు. అందులో ఒక అమ్మాయి మహా అందంగా మెరిసిపోతోంది.

ఎక్కువ సినిమాలు చూసే గోపాలనికా అమ్మాయి తెరనుండి ఊడిపడి వచ్చిన తారలా కనిపించింది.

కథ్రలాసే గోపాలం — దివినుండి భువికి దిగివచ్చిన దేవత అంటే యిలాగే— ఈమెలాగే ఉంటుందనుకున్నాడు. కలలలో అమ్మాయిలా కనిపించింది గోపాలానికి.

'ఇక్కడ గోపాలంగారనే రచయిత...'

సిగ్గుతో మెలికలు తిరిగిపోయాడు పదరు గోపాలం. 'నేనేనండీ.' ఏలాగో నోరు పెగుల్చుకున్నాడు. ఆ క్షణంలో కథకీ జీవితానికీ తేడా తెలిసినట్లయింది. కథలో పాత్రలచేత అయితే యిష్టంవచ్చిన డైలాగులు చెప్పించెయ్యొచ్చు. కాని— నిజ జీవితంలో అలా కుదరదు. డైలాగ్గా, ఆక్షనూ అన్నీ అనుకోని తీరులో వస్తాయి.

కనుబొమ్మలు పైకెత్తి చూశారు నలుగురమ్మాయిలూ. అంటే—వారు ఆశ్చర్యమూ, ఆనందమూ ప్రకటిస్తున్నారన్న మాట!

గోపాలం తాళలేకపోయాడు. తట్టుకోలేకపోయాడు—అంతటి ఆనందం, ఆశ్చర్యం కలిగలసిన అందరమ్మాయిల చూపులకి. తల వంచేసుకున్నాడు.

'మిమ్మల్ని కలుసుకోడం చాలా సంతోషంగా ఉంది. ఇంత చిన్నవయసులోనే ఎంత చక్కని కథలు రాస్తున్నారు! మీ కథలంటే మేము చెవి కోసుకుంటాం—'

'అలా అయితే నేను కథ్రలాయను.' జోకేశాడు గోపాలం. అమ్మాయిలకీ అర్థమైంది జోక. నవ్వారు.

వారిలో తారలా మెరుస్తున్న అమ్మాయి గోపాలం కళ్ళల్లోకి చూసి

'ఇక మేము వెళ్తాం -' అంది. ఆమె అలా అనడమేమిటి, నలుగురూ నిష్క్రమించారు.

వాళ్ళు వెళ్ళిపోయాక '— ఏకాంతంలో ఎంతసేపో ఏడ్చుకున్నాడు గోపాలం.

'నువ్వొట్టి ఫూల్ వి గోపాలం. ఫస్ట్ క్లాస్ ఫూలువి. అమ్మాయిలువస్తే ఊఁ, తెగ సిగ్గుపడిపోయి—కనీసం లోపలకివచ్చి కూర్చోమనయినా అనలేదు. కాఫీ యివ్వలేదు. కబుర్లు చెప్పలేదు. పాత జోకొకటి వేశావు చచ్చిపెడీ.

నువ్వు చూసిన సినిమా లేమయిపోయాయ్?

నువ్వు చదివిన నవల్లెక్కడికిపోయాయ్?

నువ్వు రాసిన ప్రేమకథలు ఎక్కడికి పోయాయ్?

అందమైన అమ్మాయిలతో అలాగేనా ప్రవర్తించడం?' అంటూ కేకలేసి చీవాట్లు పెట్టింది అంతరాత్మ

గోపాలం లెంప లేసుకున్నాడు.

ఆ వారంరోజులు పశ్చాత్తాపంతో గడిపి— యిక అలా గడపలేక పార్కుకి బయలుదేరాడు.

పార్కులో ఎదురైంది ఆమె— అదృష్టవశాత్తూ ఒంటరిగా.

'క్షమించండి...మొన్న...'

ఆమె నవ్వింది.

మరో మెర్లిన్‌మన్రో — అనిపించిందది గోపాలానికి. అతను చూసిన అమ్మాయిల అందమంతా నవ్వకుండా ఉన్నంతసేపే. పళ్ళు పైకి కనిపించేలా నవ్వినా అందంగా ఉండే మర్లిన్‌మన్రోకోవ అమ్మాయిలు అరుదని గోపాలం నమ్మకం నవ్వుతున్నా అందంగానే ఉన్న ఈ అమ్మాయి అతన్ని యిట్టే ఆకట్టుకుంది.

'మర్యాదలు చెయ్యలేదనేగా? పరవాలేదు. రచయితలకి ఫార్మాలిటీస్‌నుంచి ఎగ్జెంప్షను. మరో కథ ఆలోచిస్తూ ఉండి ఉంటారు.'

'కరక్ట్...సరిగ్గా అంతే.'

'అయితే—సారీ. మా రాక మీకు అంతరాయం కల్గించి ఉంటుంది.'

'అబ్బే. ఏమీ లేదు. మీరాకతో మా గృహం పావనమైంది.'

'మీది గృహమా?'

నవ్వేశాడు గోపాలం. 'ఉహూ. నా రూమే.'

'మీ కథలు బాగుంటాయి.'

'థాంక్స్. మీలాంటి అభిమానురాలిని పొందగలిగాక నేను రచయితనని నమ్మవలసి వస్తోంది.'

అలా ప్రారంభం అయింది శ్యామలకీ గోపాలానికీ స్నేహం.

శ్యామల అందమైనది.

గోపాలం రచయిత.

ఇద్దరూ వయసులో ఉన్నారు. కనుక—పరిచయాలు స్నేహంగా, స్నేహం—ప్రేమగా చకచక ఎదిగిపోయింది. పెళ్లీడుకొచ్చిన ఈడు పిల్లలా; కాబూలీవాలా అప్పులా.

ప్రేమ ప్రేమలా ఉండుకోలేదు. ఇంకా పై పైకి ఎదిగిపోతానంది—ధరల్లా. హోటళ్లలోనూ, సినిమా హాల్సులోనూ, పార్కులలోనూ, రోడ్లమీదా గోపాలం, శ్యామలా ప్రేమికుల ముద్రలు వేయించుకున్నారు.

శ్యామల తండ్రి విలన్ కాడు. కాదల్చలేదు.

కంపెనీ వ్యవహారాలతో సతమతమౌతున్నా—ఓకంట నాగరికతా, మనుషులూ ఎలా మారుతున్నారో కనిపెడుతూనే వస్తున్నాడాయన.

అదీకాక పద్దెనిమిది నిండిన అమ్మాయిగా ఫ్రీగా, ఫ్రాంక్‌గా—'నేను గోపాలం అనే రచయితని ప్రేమించాను. ఈ విషయం మీకు తెలుసో తెలియదోగాని యూనివర్శిటీలో చాలా మందికి తెలుసు. కనుక తప్పనిసరిగా ఆలోచించు' అని అల్టిమేటమ్ ఇష్యూ చేసేసరికి ఆయనకి శ్యామల పెళ్లి చెయ్యడం అత్యవసరం అనిపించింది. తాను అల్లుణ్ని వెదకడం అనేది పాతపద్ధతి అనీ శ్యామల జీవన సహచరుడిని అన్వేషించుకోడం నవీన నాగరికత అనీ సరిపెట్టుకుని—గోపాలం గురించి అడిగాడు.

'అతను—బి. ఏ. పాసయ్యాడు. నిరుద్యోగి. కథలు బాగా రాస్తాడు. బాగా పాపులారిటీ, అతనికి ఏ [illegible] లేదు—'

'బాగుందమ్మా, నీ సెలక్షను అతి చక్కగా ఉంది. కాని—అతను కథలు రాస్తూంటున్నాడు మరి.'

'ఫరవాలేదు నాన్నా, అది మరీ విచారించ వలసిన డిస్క్వాలిఫికేషను కాదులే.'

'మనలో కలిసి పోగలడంటావా?'

'ఇప్పటికే కలిసిపోయాడు నాన్నా!' అంది శ్యామల

* * *

ప్రేమకూడా అదృష్టంలాంటిదే అందలం ఎక్కించగలదు — అనుకోక తప్పలేదు గోపాలం.

నిరుద్యోగి గోపాలం—'రవి ప్రొడక్ట్స్'కి జనరల్ మానేజరయ్యాడు. రూములో ఉండే గోపాలం—ఇంటి వాడయ్యాడు. గోపాలం మామగారిది పెద్దయిల్లు ... భవనం.

ఒంటరి గోపాలం—'జంట'లో పార్ట్నర్ అయ్యాడు.

కాలినడకన గోపాలం — కారువాలా అయ్యాడు.

ఒకేమాటలో అన్ని విధాలా గోపాలం మారిపోయాడు.

'లక్కీ ఫెలో' అని అభినందించారు గోపాలాన్ని మిత్ర బృందం.

గోపాలం స్టేటస్ పెరిగి పోయింది.

పెళ్లికి ముందు ఎంత ఛీప్ లైఫ్ గడిపాడో—పెళ్లయ్యాక అంత కాస్ట్లీ లైఫ్ [illegible].

తొలి రోజులలో ఇవన్నీ చక్కగానే ఉండేవి గోపాలానికి. కాని—

కొన్ని నిజాలు కాలక్రమంలో శక్తిని కోల్పోయి అబద్ధాలలాగా కనిపించడం మొదలు పెడతాయి కాబోలు.


ఇవాళ ఏదయితే పరమసత్యం అనిపిస్తుందో—అది రేపటికి పచ్చి అబద్ధంలా కనిపిస్తే ఆశ్చర్యపోనవసరంలేదు. కాలానికున్న అనేక శక్తులలో యిది ఒకటి.

కొత్త జీవితంలో— అతిత్వరగానే ఏదో లోటు కనిపించసాగింది గోపాలానికి. నిజంగా తను సుఖపడ్డటంలేదేమో అన్న అనుమానం పొడసూప సాగింది.

ఐశ్వర్యం — అందగత్తె అన్ని సుఖాలనూ యివ్వదు.

గోపాలానికి కొత్త జీవితంలో హుషారు తగ్గింది.

అభిమానులూ పాఠకులూ వస్తే డ్రాయింగ్ రూములో ఖరీదయిన సోఫాలో కూర్చోబెట్టి కూల్‌డ్రింక్సు ఇచ్చి మర్యాద చేసేవాడు, కాని — ఎందుకో మనసువిప్పి మాట్లాడలేకపోయేవాడు. వాతావరణమూ, పరిసరాలూ వీటిలో ఏదో అసహజత్వం నిండినట్లనిపించేది. అంతకంటె నలుగురైదుగురు వస్తే— రూములో కాఫీలకో పార్కులోకో వాళ్లతోపాటు వెళ్లి చెప్పుకోడమే ఎక్కువ హాయిగా తోచేది. వర్తమానంకంటె, భవిష్యత్కాలముకంటెకూడా గతకాలమే మేలేమో అన్న సంశయాలకి చోటు



# కొన్ని సామాన్య వ్యాధులకు పథ్యాపథ్యములు

## మదాత్యయరోగముగలవారికి

**పథ్యాపథ్యములు :—** అతిమద్యపానం వల్ల జనించెడి రోగాలకు మదాత్యయరోగాలని అంటారు.

**పథ్యములు:—** మంచి ప్రాతబియ్యపు అన్నం, బార్లీబియ్యపు అన్నం, గోధుమ అన్నం తినవచ్చును. పులగం తినవచ్చును. పెసలు, మినుగులు వీనితో చేసే పదార్థాలు తినవచ్చును. పంచదార కలుపుకొని పాలు త్రాగవచ్చును. ఆవుమజ్జిగ అన్నం తినవచ్చును. మిక్కిలి ప్రియమైన మద్యం తగు మోతాదులో త్రాగవచ్చును. పొట్లకాయకూర, బీరకాయకూర చిక్రికూర తినవచ్చును. ద్రాక్ష, దానిమ్మ, దబ్బ, నిమ్మ, మాదీ, పొలసా, ఖర్జూర, ఉసిరిక ఫలములు తినవచ్చును. కొబ్బరికాయ నీళ్ళు త్రాగవచ్చును. కొబ్బరి తినవచ్చును. మేక, జింక, కుందేలు, లావుకపిట్ట, తిత్తిరిపిట్ట మొదలగు వాని మాంసములు తినవచ్చును. చల్లని నీరు త్రాగవచ్చును. చల్లని గాలిలోను, వెన్నెలలోను తిరుగవచ్చును. పరుండవచ్చును. శరీరానికి చందనం పూసుకోవచ్చును. మైథునం, నిద్ర, వ్యాయామం అవసరం.

**అపథ్యములు:—** క్రొత్త బియ్యపు అన్నం తినకూడదు. కందిపప్పు, ఉలవపప్పు—వీని కటు తినకూడదు. మానెపిండి వంటలు—ఆవ, వెల్లుల్లి మొదలగు కాక పైత్యకర పదార్థములు తినకూడదు. కోడిమాంసం తినకూడదు. పొగ త్రాగడం, తాంబూలం వెయ్యడం, పుల్లతో పళ్ళు తోమడం మానెయ్యాలి.

## ఆమపైత్యరోగులకు

**పథ్యములు:—** కడుపులోగాని, చెస్టులోగాని మంట, బాధ కలిగి ఉండెడి రోగానికి ఆమపైత్యమంటారు. ఈ రోగంగలవారు ప్రాతబియ్యపు అన్నం, గోధుమ అన్నం, బార్లీ బియ్యపు అన్నం తినవచ్చును. పెసరపప్పు, కందిపప్పు—వీనికట్లు అన్నంలో కలుపుకొని తగుమాత్రం నెయ్యి వేసుకొని భుజించవచ్చును. పంచదార తినవచ్చును. తేనె త్రాగవచ్చును. పేలాల గంజి త్రాగవచ్చును. అల్లం తింటూండడం మంచిది. పొట్లకాయకూర, బీరకాయకూర, లేతమునగకాయ కూర, గుమ్మడికాయకూర, పక్కదోసకాయకూర, పొట్టికాకరకాయ కూర, ఉస్తికాయకూర, అరటిపువ్వుకూర, చక్రవర్తి కూర తినవచ్చును. ఉస్తిపరుగు, బుడమపరుగు తినవచ్చును. ఆవుమజ్జిగా అన్నం తినవచ్చును. మేకమాంసం తినవచ్చును. దాహమయినప్పుడు బాగా మరిగించి చల్లార్చిన పరిశుద్ధమైన నీరు త్రాగడం శ్రేయస్కరం.

**అపథ్యములు:—** క్రొత్తబియ్యపు అన్నం, గురుకరాన్నం తినకూడదు. ఉలవ పప్పుతో చేసే పదార్థాలేవీ తినకూడదు. ఉప్పు, పులుపు, కారం కూరలలోను, పప్పులలోను బాగా తగ్గించెయ్యాలి. పుల్లని పెరుగు, మజ్జిగ త్రాగకూడదు. పుల్లని పళ్ళు తినకూడదు. చేపలు తినకూడదు. అన్నంలో మానె వేసుకోకూడదు. చేపలు తినకూడదు. మానెపిండి వంటలు తినడం మానెయ్యాలి.

## గాయములు బలముగు కవుకుదెబ్బలు తగిలినవారికి

**పథ్యములు:—** తగు మోతాదులో బ్రాందీ లేదా సారాయి దెబ్బలు తగిలిన తరువాత ఒకటి రెండుసార్లు త్రాగవచ్చును. ప్రాతబియ్యపు అన్నం, గోధుమ అన్నం, గోధుమ రొట్టెలు తినవచ్చును. నెయ్యి వేసుకొని భుజించవచ్చును. పొట్లకాయకూర, బీరకాయ కూర, కందకూర, కొయ్యతోటకూర, మునగ ఆకుకూర తినవచ్చును. మేకమాంసం, కోడిమాంసం వీని రసములు అన్నంలో కలుపుకొని తినవచ్చును. అడవి మృగ పక్షుల మాంసములు తినవచ్చును. మంచి విశ్రాంతి అవసరం.

**అపథ్యములు:—** క్రొత్తబియ్యపుఅన్నం చల్లన్నం తినకూడదు. కంది, పెసర, మినప మొదలగు పప్పులు తినకూడదు. కరుబూజా, దోస, దబ్బ మొదలగు శీతలకర ఫలములు, మజ్జిగ, పెరుగు, కలి, పులికడుగు, పులుసు మొదలగు శీతలకర పదార్థములు భుజించకూడదు. గాలిలోను, మంచులోను, వెన్నెలలోను తిరగడం పడుకోవడం— విశ్రాంతి లేకుండా పని చెయ్యడం, మైథునం, స్నానం అభ్యంజనం మానెయ్యాలి. కోపం, విచారం మొదలగు మనోవికారాలకు లోను కాకూడదు.

**సేకరణ : ఆకుండి నారాయణమూర్తి**

# ప్రేమలో ప్రమాదం

దొరికేసింది గోపాలం ఆలోచనలలో.

శ్యామల విషయంలోమాత్రం గోపాలం చెక్కు చెదరలేదు. అంత అందమైన అమ్మాయి తనకి దొరకడం జన్మజన్మాల వరం— అనే భావన అతనిలో అప్పటిలాగే ఉంది.

గోపాలానికి మామగారిమీద కొంచం మంట ఉండేది.

శ్యామల నెపంగా— తనను కంట్రోల్ చేస్తున్నది ఆయనే అని గోపాలం అనుమానం.

పెళ్లయిన మూడునెలలకే గోపాలం స్టేటస్ మరోమెట్టు పెరిగే సూచనలు కనిపించేశాయి. ఆ స్టేటస్— అంతత్వరగా పెరగడం యిష్టంలేదు గోపాలానికి.

'వద్దు శ్యామలా! ఇంత త్వరగానా? నాలుగైదేళ్లు పోనీ. ఇప్పటికి మించిపోయిందేమీ లేదు. ఏ లేడీ డాక్టరయినా...'

'నాన్న చంపేస్తాడు...'

గోపాలం అహం దెబ్బతింది.

'ఇది— మన విషయం శ్యామలా' కటువుగా అన్నాడు గోపాలం.

శ్యామల విషయంలో అమాత్రం కఠినంగా మాట్లాడ్డం అదే మొదటిసారి.

'మనవడికోసం నాన్న ముచ్చట పడుతున్నాడు. ముసలాయన కోరికను కాదనడం దేనికి?'

'మరి...నా గురించి ఆలోచించవా?'

'నేనెప్పటికీ మీ శ్యామలనేగా?!

'తల్లివయ్యాక నీకి అందమూ ఉండదు చలాకీ తనమూ ఉండదు.'

'మాతృత్వం స్త్రీ అందాన్ని యినుమడింపజేస్తుంది.' అరిందాలా అది శ్యామల.

ఇక ఏమీ అనలేదు గోపాలం. మన్నితంగా సూచించడమే తప్ప శాసించడం అనే లక్షణం అతని రక్తంలోనూ లేదు, నైజంలోనూ లేదు.

క్రమక్రమంగా అతనిలో మార్పు రాసాగింది. ఆ మార్పు—అతనికి శ్యామలమీద ఉన్న ప్రేమని మాత్రం ముట్టలేకపోయింది.

మామగారి గౌరవం నిలుపడం కోసం— మిత్రుల్ని వదులుకున్నాడు.

**(ముగింపు వైవారం)**

పెద్దకథ

# ప్రేమలో ప్రమాదం



ఇచ్ఛాపురపు రామచంద్రం

(గత సంచిక తరువాయి)

ఎప్పుడైనా వేడుక కాగలో కొంతకా నిరాశ లేగా గుట్టు సౌభాగ్యంతో స్నేహాలా — ఆయనకి నచ్చిన నారాయణరావు గారి అల్లుడుగా గోపాలం అనుకున్నాడు

క్రొత్త స్నేహాలు నిర్మలంగా ఉండవు కృత్రిమంగా ఉంటాయి అలాగే అనిపించింది గోపాలానికి అంగుమేత క్లబ్ మెంబర్‌షిప్ లాంఛనంగా తీసుకున్నా ఒకటి రెండు సార్ల కంటె అక్కడికి పోలేదు

కాలం గడపడంకోసం - కథలు రాయడమే శ్రేయస్కరంగా తోచింది సాయంత్రం వరకూ ఆఫీసుకి సేవచెయ్యడం - తరువాత ఇంటికి వచ్చి కథలు రాసుకోవడం. అలా తయారయ్యాడు గోపాలం.

అబ్బాయి పుట్టినా అతనికి అట్టే ఆనందం కలగలేదు

మామగారు ఏర్పాటుచేసిన కార్యక్రమాల ప్రోత్సాహం- అతన్ని మురిపించలేదు. అబ్బాయి తండ్రిగా — ఆ ఉత్సాహాన్ని ముభావంగా పొంగ్నాడు.

శ్యామల — అబ్బాయి పుట్టడంతో కొంచం దూరంగా ఉండసాగింది.

* * *

ఆ రోజు ... ఉదయం తలంటు పోసుకుంది. ఉల్లి రెక్కలాటి తెల్లని చీర కట్టుకుని గోపాలం గదిలోకి వచ్చింది. 'గుడ్

దేహపుష్టికి
ఆరోగ్యానికి
కుండీత-డీ.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మద్రాసు—600017

తెల్ల వెంట్రుక లుండవు
పొగడడం మాకు ఇష్టంలేదు. కానీ మా "క్వీన్ రంజన్" ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలు నల్లవిగామార్చి, అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధిపరచును. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసి యున్నారు. లాభంలేకున్న డబ్బు వాపసు. ధర రు. 10/—
Prem Trading Co. (V.N.)
P.O. Katri Sarai (Gaya)

బేబిటోన్
గ్రైప్ మిక్శ్చర్


అంతాచేసి యేడాదే. ఇంతలోనే అరు పళ్ల వచ్చేశాయి. ఎంతో సరదాగా వున్నాడు. ఆరోగ్య సూచకమైన ఆకలి. గాఢ నిద్రపోతాడు. కాని కడుపునొప్పి? అది తగ్గటం ఎంతోసేపు కాదులెండి
బేబిటోన్ గ్రైప్ మిక్శ్చర్‌కు ధన్యవాదాలు
ప్రాక్టిస్ (ABC) వారి ఉత్పత్తి
అమర్‌శోభ పోస్టు బాక్సు 518, మద్రాసు-3
పోస్టు బాక్సు 16460 బొంబాయి-16

# అనగనగా...

తప్పిపోకుండా పూసగుచ్చినట్లుగా తల్లి తండ్రులతో చెప్పింది సరళ.

'హారి పిడుగా! అన్నాడు కాశీ విశ్వనాథం సంతోషంగా.

'అయితే నిన్ను సభకు రాకుండా చేయడానికి గాను యిన్ని కబుర్లు చెప్పేదన్న మాట' అన్నది అన్నపూర్ణమ్మ.

'అవునమ్మా' నేను సభకు వెడితే తన రహస్యం వెల్లడై పోతుందిగా! అందుచేత నేను సభకు వెళ్ళకుండా చేయడానికి యెన్ని అబద్ధాలు చెప్పాడనుకున్నావు! కాని తిరిగి యింటికి వెళ్ళకుండా. సినిమాకు వెడదామని నేను అనగానే, అతని యెత్తు సాగలేదు' అన్నది సరళ విజయగర్వంతో.

'అసలు యింతకూ రజనీకుమార్ మనతో మారుపేరు చెప్పవలసిన అవసరం యెందుకు వచ్చింది?' అన్నాడు కాశీ విశ్వనాథం.

'పోనీ, రజనీకుమార్ కుర్రవాడు కాబట్టి యేదో అబద్ధం చెప్పాడనుకొందాం. కాని తాతయ్య యింతవరకూ మనతో నిజం యెందుకు చెప్పలేదు? అన్నది అన్నపూర్ణమ్మ.

'అవును అది తేల్చవలసిందే' అన్నాడు కాశీ విశ్వనాథం.

'ఇదంతా చూస్తే, రజనీకుమార్ తాతయ్య మనుమడు కాడేమోనని నాకు అనుమానం వస్తున్నది' అన్నా అన్నపూర్ణమ్మ.

'అన్నీ యిప్పుడే తేలుస్తాను' అన్నాడు కాశీ విశ్వనాథం.

తరువాత అతను మాణిక్యాన్ని పంపి, తాతయ్యను పిలిపించాడు.

'ఏం బాబూ? యెందుకు పిలిపించారు?' అని అడిగాడు తాతయ్య.

'తాతయ్యా! నిజం చెప్పు! రజనీకుమార్ తన పేరు 'కుమారస్వామి' అని మాతో యెందుకు అబద్ధం చెప్పాడు? అతను అబద్ధం చెపితే మాత్రం నువ్వు యింత వరకు మాతో నిజం యెందుకు చెప్పలేదు? ఇంతకూ రజనీకుమార్ నీ మనుమడు అవునా? కాదా?' అని గుక్కతిప్పుకోకుండా కాశీ విశ్వనాథం తాతయ్యను ప్రశ్నించాడు.

'ఈ ప్రశ్నల వల్లనే కాశీ విశ్వనాథం గారికి కొంత నిజం తెలిసిపోయింద'ని తాతయ్య గ్రహించాడు. ఇటువంటి విషయాల్లో అబద్ధం చెప్పి, తాత్కాలికంగా తప్పించుకోవడం కంటే, నిజం చెప్పడమే మంచి'దని అతను అనుకొన్నాడు.

రజనీకుమార్ శిశువుగా ఉన్నప్పుడు అతను రామ్మూర్తికి దొరకడం, తరువాత రజనీ కుమార్ ఆశ్రమంలో పెరగడం యిది వరకు తనకు సాంబయ్య చెప్పాడు కాబట్టి ఆ వివరాలన్నీ తాతయ్య కాశీ విశ్వనాథానికి విపులంగా చెప్పాడు.

మద్రాసు రావడానికి ముందు రజనీ కుమార్ రామ్మూర్తి యింటికి వెళ్ళడం తాతయ్యకు తెలియదు కాబట్టి ఆ విషయం అతను కాశీ విశ్వనాథానికి చెప్పలేదు.

'బాబూ! మీరు, కుమారుబాబు నా మనమడు అనుకొని, యిక్కడే ఉండిపొమ్మన్నారు. ఈ ఊళ్ళో అద్దెకు గదులు దొరకడం కష్టం కాబట్టి నా దగ్గరే ఉండిపొమ్మని నేనే కుమారుబాబుతో అన్నాను. కాశీ విశ్వనాథంగారు పొరబాటు పడడం వలన నన్ను యిక్కడ ఉండమన్నారు కాని నిజంగా నేనెవరో తెలిసి ఉండమని అనలేదు. అందుచేత నేను యిక్కడే ఉండిపోయినట్లయితే అది వారిని మోసం చేయడం అవుతుంది. నేను యిక్కడ ఉండను' అని కుమారుబాబు నాతో చాలసేపు వాదించాడు కాని నేను బలవంతం చెయ్యడం వల్లనే అతను యిక్కడ ఉండిపోయాడు అందుచేత యీ తప్పు నాది కాని కుమారుబాబుది యెంత మాత్రం కాదు తరువాత మీ దయ' అన్నాడు తాతయ్య.

'సరే, అదంతా నేను చూస్తాను కాని నువ్వు వెళ్ళి కుమారస్వామిని అదే, రజనీ కుమారును పంపించు' అన్నాడు కాశీ విశ్వనాథం.

తాతయ్య వెళ్ళిపోయి, రజనీకుమారును పంపించాడు,

రజనీకుమార్ వచ్చి, కాశీ విశ్వనాథానికి కొంచెం దూరంలో నిలబడ్డాడు.

'రజనీకుమార్! నువ్వు చదువుకున్న వాడవు. మారుపేర్లు చెప్పడం నేరం అని నీకు తెలుసు. అయినా నీ పేరు కుమారస్వామి అని మాతో మారుపేరు యెందుకు చెప్పావు? తాతయ్య మనమణ్ణని మాతో యెందుకు అబద్ధం చెప్పావు? అని గంభీరంగా ప్రశ్నించాడు కాశీ విశ్వనాథం.

మార్నింగ్—' కళ్ళు తెరిచాడు గోపాలం.

'ప్లీజ్ గెటప్... ఇవాళ—మన వెడ్డింగ్ యానివర్సరీ...'

శ్యామల మునుపటి కంటె వెయ్యిరెట్లు అందంగా కనిపించింది. ముఖ్యంగా ఆ చిరునవ్వు... గోపాలన్ని పూర్తిగా వశపరచుకుంది.

ఆవేళ ఆమె చెప్పినవన్నీ చేశాడు.

గోపాలాని కిష్టమయినవన్నీ డిన్నర్‌లో చోటు చేసుకున్నాయి.

ఆ రాత్రి...

గోపాలం గదిలోకి వచ్చింది శ్యామల.

అప్పటికి — కథ రాస్తున్నాడతను. శ్యామల తన గదిలోకి వస్తుందని అతనికి తెలియదు.

ఆనందంగానూ ఆశ్చర్యంగానూ చూశాడు.

ఎందుకో శ్యామల చిన్నబుచ్చుకుంది.

'డిస్టర్బ్ చేశానా ?'

'లేదు' పెన్నూ, ప్యాడూ టేబుల్ మీద పెట్టేసి — రాక్‌లోంచి అందమైన పెయింటింగ్ తీసి అందించాడు గోపాలం.

నిజంగా 'నీకు నచ్చుతుందని తీసుకున్నాను. ఈ ప్రజెంట్ స్వీకరించు.'

'థాంక్స్... గోపాలం, నిజంగా నీకు నామీద కోపంలేదూ !'

'నీమీద ప్రేమతప్ప కోపం ఎప్పుడూ ఉండదు శ్యామలా !'

'నిజంగా ?'

'నీముందు అబద్ధాలాడటం చేతకాదు.'

'థాంక్యూ వెరీమచ్. ఒక ప్రశ్నకి సమాధానం చెప్తావా ?'

'ఊఁ. పెళ్ళికిముందు అంతగానూ యిప్పుడూ నన్ను ప్రేమించగలుగుతున్నావా గోపాలం ?'

'ఆహా !'

'అయితే నేనొక కోరిక కోరతాను. తీరుస్తావా ?'

'ఏమిటి శ్యామలా ! ఉద్యోగం, ఐశ్వర్యమూ—యివన్నీ యిచ్చిన దానివి నువ్వు. నీకేమివ్వగలను ? ఇచ్చేందుకు నాదగ్గరేముంది.'

'ఉంది గోపాల్ ... ఉంది. ఇవ్వడానికి నువ్వు చాలా త్యాగం చెయ్యవలసి ఉంటుందేమో !'

'పరవాలేదు ! నీకోసం అయితే అయితే ఏం చెయ్యడానికేనా సంసిద్ధుణ్ణే.'

'సరే. అడుగుతున్నాను మరి...'

అతని భుజంమీదకు వాలిపోయింది శ్యామల.

ఆమెమెడ అతని భుజాని కానుకుంది.

శ్యామల అందంతో పాటూ ఆమె స్పర్శ కూడా వినూత్నంగా ఉంది గోపాలానికి.

మధుర భావనలలో ఉక్కిరి బిక్కిరౌతున్నాడు గోపాలం.

ఎన్నినెలలయి పోయింది శ్యామలా తనూ యింత చేరువై !

అతని చెవికి పెదవులాన్చి మెల్లగా అంది ఆమె— 'నాకోసం. నువ్వు నీ రచనా వ్యాసంగాన్ని త్యాగం చెయ్యాలి—'

అలా అని ఆమె అతని ముఖంలోకి చూడబోయింది.

గోపాలం ముఖం తిప్పుకున్నాడు.

ఒకటి—రెండు నిముషాలు గంభీరగా—మౌనంగా ఉండిపోయి చివరకు— 'సరే.' అన్నాడు నిస్సహాయస్థితిలో అన్నట్టు.

శ్యామల ముఖం వికసించింది.

ఆమె కన్నులలోకి ఒక్కసారిగా వింతో కాంతి వచ్చింది. ఆ కాంతి ఆమె అందాన్ని వందరెట్లు పెంచింది.

'నాకు తెలుసు గోపాలం... నువ్వు నా వాడివి. ఏనాటికీ...' సంతోషంగా అతని మెడచుట్టూ చేతులువేసి తనమీదకు అతని ముఖాన్ని లాక్కుంది.

గోపాలానికే మీ అర్థం కాలేదు.

మరోసారి హెచ్చరించింది శ్యామల— 'వాగ్దానం మరచిపోకూడదు మరి...'

అతనేమీ అనలేదు.

మౌనం అర్ధాంగీ కార సూచకం.

'ఒక్కమాట చెప్పు శ్యామలా!... నేను కథలు రాస్తే—'

'ఇక ఆవిషయం వద్దు. సరదాగా కబుర్లు చెప్పండి—'

చాలా నెలల పిమ్మట—ఆరాత్రి ఆనందంగా గడిచింది—శ్యామలా, గోపాలంల మధ్య. గోపాలం ఎన్నిసార్లడిగినా కారణం చెప్పలేదు శ్యామల.

* * *

కీర్తి అనేది కెరటంలాటిది. ఎంత త్వరగా పైకి లేస్తుందో అంత త్వరగానూ విరిగి పోతుంది.

గోపాలం కథలు రాయడం మానేశాక అతనికోసం వచ్చే అభిమానుల సంఖ్య క్రమక్రమంగా క్షీణించ సాగింది.

పత్రికలిచ్చే కీర్తి విలువ ఎంత అశాశ్వతమో అనుభవంలోకి వచ్చింది గోపాలానికి.

'ఇప్పుడు హాయిగా ఉంటూందికదూ, అభిమానుల గొడవలేకుండా ? అబ్బబ్బ... రోజూ ఎవరో ఒకరు...నిన్ను కాల్చుకు తినేవాడు ప్రశ్నలతో...'

శ్యామల సానునయంగా అనేది.

గోపాలానికి చాలాకోపం వచ్చేది.

బయటకు చిరునవ్వు నవ్వినా—లోపల మాత్రం అగ్నిపర్వతాలు బ్రద్దలయ్యేవి.

రచయితగా ఆ జీవితం ఎంత చక్కగా ఉండేది !

ఎవరెవరో రావడం ... అమాయకంగా ఏవేవో అడగడం...

అభిమానులలో అందమైన అమ్మాయిలు...వాళ్ళతో కబుర్లు చెప్తుంటే ఎంత సరదాగా గడిచిపోయేది కాలం !

శ్యామలకు చేసిన వాగ్దానం ధర్మమూ అని తను కలం పట్టడం మానేశాడు. అభిమానులతో ఇంటర్వ్యూలా లేవు; కరస్పాండెన్సూ లేదు.

ఇదేం జీవితం ?

కారూ, బంగళా...ఉద్యోగం; హోదా ఉండగానే సరా ?

తృప్తి అనేది వీటిలో ఎక్కడా కనిపించడం లేదు.

శ్యామలకోసం తప్పిస్తే—ఏనాడో వీటన్నిటినీ సన్యసించి మునుపటి జీవితంలోకి పారిపోయేవాడే.

కాని...శ్యామల.

ఆమె సౌందర్యం...ఆమెతో జీవితం... ఆమెమీది ప్రేమ.

ఎన్నిత్యాగాలు కోరుతూంది ప్రేమ!

అయినా—శ్యామల అటువంటి వాగ్దానం ఎందుకు తీసుకోవాలి ?

తను రచయిత కాబట్టే కదా ఆమే తనూ ఏకమయ్యారు!

కథలు రాయని గోపాలాన్ని కనీసం కన్నెత్తి చూడనయినా చూసి ఉండేది కాదేమో ఆమె

ఏ ప్రత్యేకతకోసం ఆమె తనని పెళ్ళి చేసుకుందో ఆ ప్రత్యేకత యిప్పుడామెకెందుకంత కంటగింపు అయింది ?

శ్యామల ఎంత అందమైనదో అంత విచిత్రమైన అమ్మాయి.

ఆమె ప్రవర్తనా, అభిప్రాయాలూ తన కింతవరకూ అర్థం కాకుండానే ఉండిపోయాయి. సంవత్సరం పైగా సహజీవనం చేసినా ఆమె అంతర్యం లోతుపాతులు తనకి తెలియలేదంటే కారణం—తన అజ్ఞానం కాదు. ఆమె అంతే. అనాలిసిస్ కందని వ్యక్తిత్వం.

ఇంద్రధనుస్సులోని ఉదారంగునీ, విరిగిపడే కెరటపు వొంపులో మెరిసే వెండి జరీ మెరుపులనీ, పోక ఆకులమీద జాలువారే పున్నమి వెన్నెలనీ మెచ్చుకుంటుంది శ్యామల. కళాతృష్ణా, అభిరుచీ కలిగిన శ్యామల—తను రచన చేయకుండా సంకెళ్లు వేసింది.

ఏమనుకోవాలామె గురించి.

* * *

ఏం చెయ్యడానికీ తోచక — ఎదురుగా ఉన్న షిరాజ్‌మల్ ఆర్ట్ సెంటరులోకి నడిచాడు గోపాలం.

గోపాలాన్ని షిరాజ్‌మల్‌కి తెలుసు— నారాయణరావ్ అల్లుడిగా. అందుచేత ముఖమంతా నవ్వు చేసుకుని — కూల్ డ్రింక్‌తో సహా వచ్చాడు గోపాలం దగ్గరికి.

స్వయంగా ఒక్కొక్క షోకేసూ చూపెడుతున్నాడు షిరాజ్‌మల్. గోపాలానికి బాగా తెలుసు — ఆ షోకేసులలో కళ తక్కువా, ఖరీదెక్కువా అని. కాని—షిరాజ్‌మల్ అదంతా ఆర్టే అంటూ ఒక్కొక్క పీస్‌నీ తనే మెచ్చుకుంటున్నాడు.

కష్టపడి—పళ్లు పైకి పెట్టి షిరాజ్‌మల్ చేసిన దరహాసానికి, అతనందించిన కూల్ డ్రింక్‌కీ రుణపడి ఉండటం యిష్టం లేక — అరవై రూపాయలు చెల్లించి ఒక చిత్రమైన పీస్ తీసుకున్నాడు గోపాలం.

ఆ పీస్ చూడగానే గోపాలంలో ఒక భావం కదిలింది.

మగవాడిని ప్రేమించినంత మాత్రాన స్త్రీ అతని అంత స్వేచ్ఛనీ హరించే ప్రయత్నాలు చెయ్యకూడదు. అతనికి కొంత జీవితం మిగల్చాలి. అప్పుడే ఆ ప్రేమ పదికాలాలు జీవిస్తుంది.

ఆర్ట్‌లో ఉన్న అద్భుతమైన గుణం యిదే. ఆ పీస్ తయారు చేస్తున్నప్పుడు ఆర్టిస్ట్ మనసులో, అతని ప్రయత్నాలలో ఏ ఉద్దేశాలున్నాయో? ఆ పీస్‌ని చూసినప్పుడు మాత్రం గోపాలానికి ఒక సత్యం స్ఫురించింది.

ఇదే భావం శ్యామలలో మెదలాలని కోరుకున్నాడు గోపాలం. అలా జరిగి—ఒక్కసారి ఆమె చేసిన పొరపాట్లు తెలుసుకుని—కళ్ళు తెరచి తనకు యీ బంగారు సంకెళ్ళనుంచి కొంచెం విముక్తి కలిగిస్తే ...అలా ఆశపడ్డాడు.

ఆ క్షణాలలో అతను — ఆర్ట్ అనేది అద్దం లాటిదనీ—అందులోకి ఎవరు తొంగి చూస్తే వారి భావాలే ప్రతిబింబిస్తాయనీ—మరచిపోయాడు.

ప్యాక్ పట్టుకుని కారు దగ్గరకి వచ్చాడు గోపాలం

'హలో షేక్స్‌పియర్...' చనువుగా పిలుపు.

భుజం మీద చెయ్యి పడింది.

బాధగా చూశాడు గోపాలం.

'నువ్వు కనిపించి ఎన్నాళ్ళయిందో తెలుసా?'

గోపాలం మౌనంగా ఉండిపోయాడు.

హఠాత్తుగా గొప్పవాడైపోయిన మనిషికి — పూర్వాశ్రమంలోని స్నేహితులూ స్నేహాలూ విచిత్రమయిన చిక్కులు తెచ్చిపెడతాయి. అవతలవాళ్ళు అంతస్తులు మరచి ఆప్యాయంగా పలకరించినా— ఆ ఆప్యాయతని వీళ్లు స్వీకరించనూ లేరు, ప్రతిపాదించనూ లేరు.

'శ్యామల ఎంత అందమయినదయినా—మరీ యింతగా మారిపోకూడదు. కొత్త కాపురం — కొత్త కుండలో నీళ్లలా తియ్యగా ఉంటుందనుకో కాని — మరీ ఎక్కువగా తీపితింటే అతిత్వరగా మొహం మొత్తుతుంది.'

'అదేమీ కాదులే.'

'మరి? పాత స్నేహాలూ, స్నేహితులూ—అన్నిటినీ మరచిపోయేంతగా నిన్ను లోబరుచుకున్న విషయం ఏమిటి?'

'.........'

'స్నేహాలూ, స్నేహితులూ— జీవితంలో వరాలు గోపాలం. మనిషిలోనూ, పరిస్థితులలోనూ ఎటువంటి మార్పులొచ్చినా— స్నేహాలను చెక్కుచెదరకుండా ఉంచుకోగలిగినవాడు ధన్యజీవి స్నేహం విలువ తెలిసినవాడెవడూ వాటిని నిర్లక్ష్యం చెయ్యడు'

నిజాలని కాదనే శక్తి మంచిమనిషికి ఉండదు. గోపాలానికీ లేదు. కొన్ని పరిస్థితులలో ఆత్మరక్షణకి మౌనాన్ని మించిన కవచం మరొకటుండదు అనుభవపూర్వకంగా ఆ సత్యాన్ని తెలుసుకుంటున్నాడతను.

'ఒక్కసారి— మనమిత్ర చతుష్టయం కలుసుకోవాలి కొన్ని గంటలు...'

గోపాలం యిరుకులో పడ్డాడు.

మోహన్ ఆహ్వానానికి అర్థం తెలుసు. కాని—బ్రిడ్జ్ టేబులుముందు కొన్నిగంటలు గడిపి— దాదాపు అర్ధరాత్రి యిల్లు చేరితే— శ్యామలకి ఏం సంజాయిషీ యిచ్చుకోవాలి?

విచిత్రమైన తన జీవితంలో — స్వేచ్ఛ అనేది శూన్యం పైవాళ్ళకి తను ఎంత సుఖపడుతున్నట్లు కనిపిస్తాడో—నిజానికంత చికాకుగా ఉంది జీవితం.

'విశ్వానికి కథలపోటీలో మొదటి బహుమతి వచ్చినట్లు టెలిగ్రాం వచ్చింది. నేను నీకోసమే బయలుదేరాను విశ్వం చిన్న పార్టీ యిస్తున్నాడు. నిన్ను ఎలాగయినా తీసుకురమ్మని కోరాడు'

'ఏం? తను రాకూడదా?'

'సారీ బ్రదర్... నీమీద చాలా అపోహలేర్పడిపోయాయి మనవాళ్ళకి. వాటిని నిర్మూలించడానికేనా నువ్వొక్కసారి వచ్చి తీరాలి.'

## బంగాళదుంప-పెరుగు పచ్చడి

కావలసిన వస్తువులు —కొలతలు (నలుగురికి)

| | |
|---|---|
| బంగాళదుంపలు | —115 గ్రా |
| పెరుగు | —225 మిల్లీ లీటర్లు |
| మిరప్పొడి | —5 గ్రా |
| ఉల్లిపాయలు | —15 గ్రా. |
| ఉప్పు | —సరి పడినంత |

పద్ధతి —

బంగాళ దుంపలు మెత్తబడే దాక వుడకనిచ్చి తొక్కలుతీసి ముక్కలు కోసుకోవాలి

పెరుగులో మిరపపొడి, ఉప్పు, తరిగిన ఉల్లిపాయ ముక్కలువేసినున్నగా కలుపుకోవాలి

తరిగిన బంగాళ దుంపముక్కలు అందులో వేసుకోవాలి జీలకర్ర పొడిగాని, తరిగిన కొత్తిమీర గాని చల్లుకోవాలి. —కూ. రా.

'నా గురించి అపోహలా ?' నివ్వెర పోయాడు గోపాలం.

'ఆహాఁ. అంతే. ఒకసారి విశ్వం వచ్చి–కథలగురించి ప్రస్తావించబోతే చాలా విముఖంగా ప్రవర్తించావుట .'

జ్ఞాపకం వచ్చింది గోపాలానికి.

ఇక కథలు వ్రాయనని — శ్యామలకి వాగ్దానంచేసి విన్నాళ్లో కాలేదప్పటికి. మనస్సు యింకా ఆ బాధకి కొంచమయినా అలవాటు పడలేదు. రచనా వ్యాసంగంకూడా ఓవిధమైన వ్యసనమే మెదడులో బరువు దింపుకోనంతసేపూ ఎంత బాధ !

అటువంటి బాధ అనుభవిస్తున్నప్పుడు విశ్వం—ఏదో కథ పట్టుకుని చదివి అభిప్రాయం చెప్పమన్నాడు. అప్పటికింకా అతను ప్రాథమిక దశలోనే ఉండేవాడు

ఎంతలో ఎంత ఎదిగిపోయాడు!

నిర్విరామంగా కృషిచేసి ఉంటాడు. కృషి ఎప్పుడూ ఫలితాన్నిచ్చి తీరుతుంది—త్వరగానో, ఆలస్యంగానో.

ఇప్పుడు— ఏమయినా పార్టీకి హాజరై తీరాలి తనమీద ఏర్పడిన అపోహలను చెదర గొట్టుకుందుకు కాదు. విశ్వాన్ని అభినందించేందుకు ఆనాటి తన ప్రవర్తనకు అపాలజీ చెప్పుకుందుకు

'కమిన్...కారు యింటిదగ్గర వదిలేసి వచ్చేద్దాం–'

'ఇంటికి వెడితే– మళ్లీ...'

'తిరిగిరానని సందేహమా ?' పౌరుషం వచ్చేసింది గోపాలానికి నిజానికతనాక్షణాల్లో అనుకుంటున్న దేమిటంటే–ఇంటికి వెళ్ళి– కాదూ, ఖరీదైన డ్రెస్ వదిలేసి, మునుపటి గోపాలం అయి– తిరిగివచ్చి పాత కంపెనీలో హుషారుగా పాల్గొందామని పరిస్థితులూ, వాతావరణమూ అనుకూలంగా ఉంటే శ్యామలతో తను ఈ రాత్రి ఆలస్యంగా వస్తానని చెప్పడం...అది

'ఉహుఁ. ఇంకా అంత అస్వతంత్రుడిగా పరిగణించడంలేదు. నిన్ను ఆలస్యం ఔతుందేమో అని–'

'సరే ..పద ఇంటికి వెళ్లొద్దులే.'

కారు– హైవే వైపు మళ్లించాడు గోపాలం.

'డ్రైవింగ్ బాగానే నేర్చుకున్నట్లుంది' కాంప్లిమెంట్ చేస్తున్నట్లు అన్నాడు మోహన్.




MFGRS: PHARMA MEDICO (INDIA) PVT. LTD. BOMBAY-60-NB

ఏజెంట్లు. (1) సిటి ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు,
భావనారాయణ వీధి విజయవాడ—1 (ఆం.ప్ర.)
(2) ఫార్మా ట్రేడర్సు (హైదరాబాద్),
కందస్వామి రోడ్, సుల్తాన్ బజార్, హైదరాబాదు (ఆం ప్ర)



మీ కేశ సంపదకు

జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా-దానిలో అటువంటి శక్తి, సువాసనా ఉన్నాయి - శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికి. చల్లదనానికి. దానికదేసాటి.

రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.

రీటా




✳ స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

నేడే ఒక సీసా కొనండి

ప్రతిచోటా దొరుకును

వీటో కంపెని, బొంబాయి, కలకత్తా, మద్రాసు

'నీ ప్రాణాలకేం ఫరవాలేదు. ఇంకా నా మీద విశ్వాసం చాలకపోతే వెనక సీట్లోకి వెళ్ళి కూర్చో.'

'నీ సామర్థ్యం మీద నా కెప్పటికీ విశ్వాసం ఉండి తీరుతుంది.'

హటాత్తుగా బ్రేక్ వేశాడు గోపాలం.

'ఎందుకని ?'

'వాడు ంయా కారు డ్రయివరు. సమయానికి కనిపించాడు.'

కారు దిగి—డ్రయివర్ని పిలిచి ఏవో చెప్పాడు.

గోపాలం, మోహన్ కాలినడకను బయలు దేరారు.

విశ్వం రూము అక్కడికి ఆట్టే దూరం లేదు.

పదినిముషాల నడకతో విశ్వం గదికి చేరుతున్నారు.

ఒక్క ముక్కలో ఆ వాతావరణం గురించి చెప్పాలంటే — సర్వాలంకారాలూ చేసుకుని పాత్రలకోసం ఎదురు చూస్తున్న స్టేజిలా ఉంది విశ్వం రూము. మంద్రంగా ఇంగ్లీషు సంగీతం ప్రసారమౌతోంది.

పెద్ద రౌండ్‌టేబుల్ మీద—ప్లేట్లు. వాటిని కప్పుతూ సిల్కు గుడ్డలు. టేబులు మధ్యగా మధు పాత్ర.

గోపాలం ఆ గదిలో అడుగు పెట్టేసరికి ఒక్కసారిగా రెండు కంఠాలు 'వెల్‌కమ్ టు గోపాలమ్ ద గ్రేట్—' అని అరిచాయి ఆనందంగా.

అతనికి సిగ్గేసింది.

తాను ఎంత దూరం అయిపోయినా— వాళ్ళు మాత్రం అప్పటి అంత సన్నిహితం గానూ ఉన్నారు!

నిజమయిన స్నేహం నీడవంటిది. అనుక్షణమూ మనిషి ననుసరిస్తూనే ఉంటుంది —అతను గమనించినా మానినా.

నీడనుంచీ, నిజమయిన స్నేహంనుంచీ విడిపోవడం ఎవరితరమూ కాదేమో!

'కంగ్రాట్స్ మై డియర్ విశ్వం ఫర్ యువర్ అచీవ్‌మెంట్. విష్ యు మెనీ హాపీ రిటర్న్స్ ఆఫ్ ది యీవెంట్.'

'థాంక్స్. నువ్వు పార్టిసిపేట్ చేసి ఉంటే—ఈ పార్టీ యిద్దరమూ కలిసి యిచ్చేవాళ్ళం.'

'అదేమీ కాదులే.'

గాజుగ్లాసులు గాలిలోకి లేచాయి.

మధు సేవ సాగుతోంది.

ఛీర్స్ చెప్పుకున్నారు. ప్రతిగా గాజు గ్లాసులు గలగల లాడాయి.

డైనింగ్ కుపక్రమించారు.

చిప్స్ నములుతూ అడిగాడు విశ్వం— 'గోపాల్! నువ్వు కథలు రాయడం మానేశావేం ?'

గోపాలం తాగిన మాట వాస్తవమే కాని —స్థిమితం తప్పేస్థితికి వెళ్ళిపోలేదు.

నిజం చెప్పకుండా నిగ్రహించుకో గలిగాడు వాటంతో.

'చెప్పు గోపాలం. నువ్వు గొప్పవాడివైనమాట వాస్తవమే కాని. కథలురాయడంలో డిగ్నిటీ ఏమీకాదుగా ?'

'ఛఛ...అటువంటి దేమీకాదు.'

'మరి ?'

'ఏమిటో అలా గడిచి పోతోందంతే. కంపెనీ వ్యవహారాలూ గట్రా కొత్తకదా ? మెదడు పెట్టి నేర్చుకోకపోతే ... చాలా నష్టం—'

నిజానికి కంపెనీ వ్యవహారాలో తను ఊడ బొడిచేసిందేమీ లేదు. కిందవాళ్ళు రకరకాలుగా పరీక్షలుచేసి కాగితాలు తయారుచేసి పంపితే కంట్రాక్టులమీద ఓసంతకం గీకి పారెయ్యడం, అంతే. కంట్రాక్టుల తాలూకు కండిషన్లయినా చదివే ఓపిక ఉండదు.

'వివాహం విద్యనాశాయ. శోభనం... సర్వనాశాయ...అలా కాదుకదా ?'

'కాదులే.' తేలిగ్గా నవ్వేశాడు గోపాలం.

'ఏమో, నిన్ను చూస్తూంటే అదే అనుమానంగా ఉంది. పెళ్ళయిన తొమ్మిది నెలలకి తండ్రి అయిపోవడం — కథలు రాయకపోడం—రమ్మనీ, స్నేహితులనీ మరచిపోడం...' నిషాలో వళ్ళు తెలియకుండా మాట్లాడుతున్నాడు విశ్వం. కథకి మొదటి బహుమతి రావడం ఒక నిషా...తరువాత... అతను తాగి ఉన్నాడు.

'ఇప్పుడు సాహిత్యంలో కొత్త ప్రయోగం ఏమిటో తెలుసా గురూ ?'

'ఏమిటి ?' అనాయాకంగా అడిగాడు. గోపాలం.

'ఇద్దరూ, ముగ్గురూ కలిసి ఓ కథను తయారు చెయ్యడం.'

'ఒక్కకథకి యిద్దరూ ముగ్గురూ రచయిత లెందుకు ?'

'అదో నావెల్టీ. అంతే. ఫరవాలేదు. ఇద్దరేసీ ముగ్గురేసి రాసిన కథలు బాగానే పాప్యులర్ అౌతున్నాయి.'

రమ్మీ టేబులు రడీ అయింది.

'ఇవాళ ఫైవ్ అండ్ టెన్—ఇంటర్నేషనల్. అలా అయితే సెలిబ్రేషన్ కళ కడుతుంది.'

'కానివ్వండి—' అంటూ కార్డ్సు కట్ చేశాడు గోపాలం.

ఆట సాగుతోంది. మధ్యేమధ్యే పానీయం.

పెద్దగా ఎవరినీ వరించడంలేదు విజయ లక్ష్మి. లక్ష్మి తన చంచల స్వభావాన్ని ప్రదర్శిస్తూ అటూయిటూ చేతులు మారుతోంది.

'కథలు రాయడం మరిచి పోయినా— కార్డ్సు మరచిపోలేదు గోపాల్—' డ్రావ్ చేసిన విశ్వం—గోపాల్ కిందముక్కని తీసి టి. సి, డి. సి. పెడుతూంటే అన్నాడు.

'ఎవరన్నారు నేను కథ్రలాయడం మరచి పోయానని ?'

'పోనీ, ఓకథ రాసి విశ్వం ముఖాన పారెయ్యరాదూ ?' అన్నాడు మోహన్.

'నిజమే గోపాలం. నీ కథలు చదివి చాలాకాలం ఐపోయింది. చక్కని ప్రేమకథ ఒకటి రాసి పత్రికల తుప్పు వొదలగొట్టు—' ప్రసాద్ ఉవాచ.

'రాస్తాను.' అన్నాడు గోపాలం.

గడియారం—గంట కొట్టింది—టైము రెండున్నర.

'వెరీగుడ్. ఇద్దరం కలిసిరాద్దాం, గోపాలం అండ్ విశ్వం...ఆ పేరుతో, ఏం?'

గోపాలం సమాధానం చెప్పకుండా ప్యాక్ లోంచి కార్డు తీశాడు; అల్‌కౌంట్ పేక కాస్తా డిక్ అయింది.

'కమాన్ గోపాలం...లాస్ట్ రౌండ్... ఈ గ్లాసు తీసుకో. మనం జంటగా కథలు వ్రాయబోయే కార్యక్రమానికిదిశుభారంభం.'

గ్లాసు ఖాళీచేసి—సిగరెట్ అంటించాడు గోపాలం.

అతని సిగరెట్‌తోనే తన సిగరెట్ను అంటించుకున్నాడు విశ్వం.

'ఛాలెంజ్ చేసే ప్లాటుంది గోపాలం, మొదటి సగమూ నేను వ్రాస్తాను. రెండవ సగం నువ్వు వ్రాయాలి. నా భాగం చెప్పేదా?'

'ఊఁ...'

'అందమైన—కథలు రాసే అబ్బాయి ఉంటాడు.'

'అందమైన అనేది కథలకు చెందిన విశేషమా? అబ్బాయికా?'

'రెండిటికీని.'

'ఊఁ. కానియ్...'

'చాలా అందమైన అమ్మాయితో అతనికి పెళ్ళవుతుంది—'

'నాచురల్లీ...'

'నే నొప్పుకోను—' కలుగజేసుకున్నాడు మోహన్. 'అందమైన అబ్బాయిలకి అందమైన అమ్మాయిలతో పెళ్ళి అయ్యే ప్రాబబిలిటీ అతి తక్కువ కావాలంటే ఏ 'జంటనైనా చూడండి' మోహన్ ఈ మధ్యనే ఏమ్మే స్టాటిస్టిక్స్‌లో చేరాడు.

'అవి జీవితాలు. ఇవి కథలు—' అన్నాడు విశ్వం.

'కథలు జీవితాలకి దగ్గరగా ఉండాలిగా?' ప్రశ్నించాడు ప్రసాద్.

'జీవితాలే కథలయితే సాహిత్యం చప్పగా తయారవుతుంది. కళ—జీవితంలోని మెరుపులని బయటకు లాగేదిగా ఉండాలి. అందుకే కథలు — లాటరీలో ప్రైజురాని వాళ్ళగురించి కాక—ప్రయిజు వచ్చినవాడి గురించే చెప్తూంటాయి సాధారణంగా.'

'కథ కానియ్ విశ్వం—' అడిగాడు గోపాలం.

అతను ఆత్రుత పడుతున్నాడు. విశ్వం చెబుతున్నది తన కథ కాదు కద అన్న అనుమానం అతన్ని పీక్కుతింటూంది.

'పెళ్ళయ్యాక—ఆమె అతన్ని అడుగుతుంది—ఇక కథలు వ్రాయొద్దని—'

'ఎందుకని?'

నవ్వాడు విశ్వం. 'నా భాగం అంతవరకే. ఇక ముగించవలసింది నువ్వు నువ్వూ రచయితవేగా? అందుచేత...'

'ఏదో కారణం ఉండి ఉండాలి లేకపోతే ఆమె అలా అడగదు.'

'నిజమే. సరి అయిన — బలమయిన కారణం ఉండితీరాలి. ఎటొచ్చీ అది ఏమిటనేదే మర్మం—సారీ—నువ్వు ఆలోచించాలి. ఆమెచేత చెప్పించే కారణం సమంజసమైనదయి ఉండాలి అప్పుడే కథకి పటుత్వం ఏర్పడుతుంది'

'ఔను. కాని...'

'ఏమిటి నీ సందేహం?'

'ఆడవాళ్ళు...ముఖ్యంగా — అందమైన అమ్మాయిలు చిత్రంగా ప్రవర్తిస్తారు. వాళ్ళ ఆలోచనా వైఖరి ఒకపట్టాన అర్థం కాదు.'

'ఆడవాళ్ళ గురించి నావన్నీ ఊహలే తప్ప... నిజాలు నాకు తెలియకపోవచ్చు. బ్రహ్మచారిని కదా? అందుకే ముగింపు నీకు వదిలిపెట్టడం. పెళ్ళయినవాడివి తండ్రివీ కనుక — కథ ముగింపు నీకే వదిలేశాను.'

'అది సరే, నువ్వేమాలోచించావ్?'

'నేనేమీ ఆలోచించలేదు' అన్నాడు విశ్వం.

'ఇంపాసిబుల్. రైటర్‌గా నన్ను మోసం చెయ్యలేవు మొదటిభాగం తీసుకున్నా — ముగింపు గురించి తప్పకుండా ఆలోచించి ఉండాలి నువ్వు. నీ ఆలోచనలో ఆ కథ ముగింపేమిటో చెప్పాలి.'

'నాకంటే అనుభవజ్ఞుడివైన రచయితవి నువ్వు నా ఆలోచనల ప్రభావం నీమీద ప్రసరిస్తే— అది నీ సమర్థతకు అడ్డు పడవచ్చు. కథ చెడిపోడం నా కిష్టం లేదు.'

'సరే.'

మరొక అరగంట ఆడాక — అందరికీ ఆవలింతలు ప్రారంభించాయి. ఇస్పేటూ ఆఠీనూ ఒకలాగే కనిపించడం మొదలు పెట్టేసరికి గడియారం మూడున్నర అని హెచ్చరించింది.

'గోపాలం... ఇప్పుడు ఇంటికేం వెడతావు' ఇక్కడే పడుకోరాదూ?'

'వద్దు.. ఫరవాలేదు.'

'నిన్ను బలవంతపెట్టం. పెళ్ళయినవాళ్ల కట్టడిగురించి మాకేమీ తెలియదు


ఆల్బో-సాంగ్

అన్ని వయసుల
వారికి ఆదర్శక బలవర్ధకం

మీరు అన్నివిధాల ఆరోగ్యంగా వుండాలంటే మీకు ఆల్బో-సాంగ్ అవసరం వృద్ధులకు యువకులకు కూడా పటిష్టమైన శరీరాన్ని ఆరోగ్యాన్ని సంపాదించుటకు ప్రత్యేకమైన పదార్థాలు ఆల్బో-సాంగ్‌లో చేర్చబడ్డాయి. ఈ రోజు ప్రతి రోజూకూడా ఆల్బో-సాంగ్ తీసుకోండి. సర్వదా మీరు ఆరోగ్యంగా వుంటారు.






జె అండ్ జె. డీషేన్
హైదరాబాదు (దక్కన్).

కద...నిన్ను దిగవిడచి వస్తాం.'

'అవసరంలేదు. నేను వెళ్ళగలను—'

గోపాలం బయటకు వచ్చాడు.

వెన్నెల చక్కగా ఉంది.

నిర్మానుష్యమైన నగరవీధులలో—అలా ఒంటరిగా— వెన్నెలలో నడక సాగిస్తున్న గోపాలంలో ఆలోచనలు చెలరేగాయి.

ఈ బంగారు బందిఖానా వొద్దు. మనిషికి కావలసింది— అంతస్తు, ఐశ్వర్యమూ— అవేవీ కావు. స్వేచ్ఛ కావాలి.

ఒకసారి పోగొట్టుకున్న స్వేచ్ఛను తిరిగి పొందడానికి చాలా మూల్యం చెల్లించవలసి ఉంటుంది.

ఏమయినా సరే — తను యిక స్వతంత్రంగా గడుపుతాడు.

నారాయణరావు గురించీ శ్యామలగురించీ తన జీవితం ఎదగకుండా మరమేకుల పటంలో బిగించుకోడం యిక తన తరం కాదు.

శ్యామలకిచ్చిన వాగ్దానాన్ని వెనక్కి తీసుకుని అయినాసరే తను మళ్ళీ కథలు వ్రాస్తాడు. యాంత్రికంగా సాగుతున్న జీవితంలో అవే కొంత ఊరటనిస్తాయి.

'కీర్తి'ని రుచిచూపిన మనిషి తాను. ఆ దాహం తీర్చుకుంటూ ఉండకపోతే జీవితం అతి త్వరలోనే ఎండిపోతుంది. అప్పుడప్పుడు వెనక్కి తిరిగి చూసుకుందుకు జీవితంలో మెరపులుండాలి. అటువంటి మెరపులు సృష్టించుకోకుండా ఉండలేడు తను. దీన్ని బలహీనత అన్నా సరే.

శ్యామల ప్రేమకంటె — మామగారి ఆదరంకంటె — గడుపుతున్న ఖరీదయిన జీవితంకంటె ఆ మెరపులు ఎంతో ఎక్కువ విలువైనవి. తన శక్తి సామర్థ్యాలతో సృష్టించుకునే ఆ మెరపులు తనకి అమూల్యాలు.

రేపు — తను — శ్యామలకిచ్చిన వాగ్దానాన్ని వెనక్కి తీసుకుని — మళ్ళీ రచన ప్రారంభిస్తాడు.

గోపాలం పడుకోబోయే ముందు కూడా ఆ నిర్ణయాన్ని మరోసారి మననం చేసుకున్నాడు.

* * *

గోపాలం లేచేసరికి పది గంటలైంది.

అతను కళ్ళు తెరిచేసరికి—అతని కెదురుగా కనిపించింది శ్యామల.

## ప్రేమలో ప్రమాదం

'గుడ్ మార్నింగ్ గోపాలం. ఇవాళ... వెడ్డింగ్ యానివర్సరీ.'

'అవును శ్యామలా!'

'డిన్నర్‌లోకి ఏం స్పెషల్స్ చేయించేది?'

'నీకు తెలియని యిష్టాలేమున్నాయి నాకు?' కొంచెం ఆగి అన్నాడతను.

'నీ కిష్టమైనవి చేయించు శ్యామలా!'

'రాత్రి—చాలా ఆలస్యంగా పడుకున్నట్లున్నావు!'

'ఔను శ్యామలా!...' నిజం చెప్పాలా వద్దా అని ఆలోచిస్తూనే అసంకల్పితంగా అనేశాడు. 'రాత్రి—మిత్రులతో కలిసి...'

'నాకు తెలుసు గోపాలం. ఇవాళ...' వాక్యం పూర్తి చెయ్యకుండానే వెళ్ళిపోయింది శ్యామల.

అరగంటలో తయారయ్యాడు గోపాలం.

డ్రయివర్‌ని పిలవబోతూంటే శ్యామల వచ్చి— 'ఇవాళ ఆఫీసుకి రావద్దన్నారు మిమ్మల్ని. ఆయనకి జ్ఞాపకం ఉంది— యివాళ మన వెడ్డింగ్ యానివర్సరీ డే అని.' అంది.

గోపాలానికి ఆ స్వేచ్ఛ అంత రుచించలేదు. కారణం—అది ఒకరిచ్చినది. తను తీసుకున్నది కాదు.

తన గదిలోకి వచ్చి ఆలోచిస్తూ కూర్చున్నాడు.

పేపర్లూ, నిద్రా ... అన్నీ అయ్యేసరికి సాయంత్రం నాలుగు గంటలయింది.

శ్యామలకోసం చూశాడు.

'అమ్మగారు కారు తీసుకుని షాపింగ్‌కి వెళ్ళారు బాబూ!'

కొంచెంసేపు గార్డెన్‌లో తిరిగాడు — ఆలోచిస్తూ.

అతని ఆలోచనలలో— శ్యామల, మామగారు... తన గతజీవితం, వర్తమానం ... కథ ముగింపు. అన్నీ చోటు చేసుకున్నాయి.

మెల్లగా చీకటి పడింది.

కొంచెం సేపటికే పెద్ద ప్యాకెట్‌తో కారు దిగింది శ్యామల.

ఎనిమిదిగంటల ప్రాంతంలో డిన్నర్‌కి పిలిచింది గోపాలాన్ని.

భోజనం అయ్యాక— 'వెన్నెల చాలా బాగుందని— మేడమీద పక్కలు వేయించాను. నీకు వెన్నెలంటే ఎంతో యిష్టం కదూ గోపాలం?' అంది.

గోపాలం ఒంటరిగా మేడమీదకు నడిచాడు. సగం మెట్లు ఎక్కాక శ్యామల కందించవలసిన కానుక గురించి జ్ఞాపకం వచ్చింది. క్రిందకు దిగి— అది తీసుకుని మీదకు వెళ్ళాడు.

బాల్కనీలో వేశారు బెడ్స్.

వెన్నెలా, తెల్లదుప్పట్లూ పోటీ పడుతున్నాయ్. పరుపులమీది మల్లెమొగ్గలు విచ్చుకుంటూ సువాసనలు విరజిమ్ముతున్నాయి.

శ్యామల అభిరుచిని అభినందించకుండా ఉండలేకపోయాడు. తొమ్మిది దాటుతూంటే...

విశాఖ సంపెంగల వాసనలు వెంటబెట్టుకుని వచ్చింది శ్యామల;

మల్లెపూవు రెక్కపాటి చీర కట్టుకుంది. మెత్తగా, మృదువుగా...తెల్లగా ఉందా చీర. ఆ చీరలో శ్యామల అందం తెరమరుగున పాలరాతి బొమ్మలా అద్భుతంగా ఉంది. తలంటుకు జుట్టు విరబోసిన పరిమళం వీస్తోంది.

అతనిపక్కన కూర్చుని చేతిలోకి చెయ్యి తీసుకుని మెల్లగా అంది శ్యామల. 'గోపాలం! నీకు నేనంటే ఎంత ప్రేమ!'

ఆశ్చర్య పడుతున్నట్లు చూశాడు గోపాలం.

'నిజంగా!' ఇవాళ నేనొక పందెం గెలిచాను తెలుసా?'

'ఏమిటి?' అడిగాడు.

'మెల్లగా చెప్తాను. ఈ సంవత్సరం పాటూ నిన్ను చాలా శ్రమ పెట్టాను కదూ?'

'ఏ విషయంలో?'

'కథలు వ్రాయొద్దని వాగ్దానం తీసుకుని.'

గోపాలం మౌనం దాల్చాడు.

'నేను చాలా నేరంచేశాను. క్షమించవూ?'

'ఛ! దీనిలో క్షమించడాని కేముంది?'

'నేను—మామూలు ఆడదాన్ని గోపాలం. నీవంటి ఉన్నతుడికి తగను'

'ఏడుస్తున్నావా శ్యామలా! ఇవాళ... నీకేమైంది?'

'నన్ను శిక్షించు గోపాలం. అప్పుడే నాకు తృప్తి. ఒట్టు అసూయాపరురాలిని

నేను.'

'అర్థం కావడంలేదు శ్యామలా!' ఆమె కన్నీళ్లు కొనగోటితో మీటాడు.

'క్రిందటేడు... నీ దగ్గర ఎందుకు వాగ్దానం తీసుకున్నానో తెలుసా ?'

'తెలియదు.'

'అయినా నాకు వాగ్దానం చేశావు! అంత ప్రేమ నేనంటే. కాని...నేనే నిలుపుకో లేక పోయాను. స్వార్థపరురాలినై పోయాను.

నేను అనూయపడ్డాను గోపాలం. అసూయపడ్డాను. నీకంతా చెప్పేస్తాను. ఆ రోజుల్లో — నువ్వంటే వెర్రిప్రేమ. నీకోసం అభిమానులమంటూ రకరకాల అమ్మాయిలు వచ్చేవారు. నవ్వకు గోపాలం. నేను భయపడేదాన్ని, నీ హృదయం నా కెక్కడ కరువౌతుందో అని! అది ఒక కారణం.

కథలు రాసేటప్పుడు — రెండుసార్లు పిలిస్తే తప్ప పలికేవాడివికావు.

అంతటి ఏకాగ్రత నాకు భయంగొల్పేది.

నిన్ను ప్రేమించినన్నాళ్లూ నాకు నీ గురించి ఏ సందేహాలూ ఉండేవికావు. అదేమిటో—నిన్ను పెళ్లి చేసుకున్నాక నీమీద అనుమానాలు రేకెత్తించేవి నీకథలు! ఒక్కొక్క కథలోని అమ్మాయిని ఏకాంతంలో తలుచుకుని కుమిలిపోయేదాన్ని— ఆ అమ్మాయి సజీవురాలేమో అని.

నిన్నభినందించడానికి మొదటిసారి వచ్చినప్పుడు నాతో వచ్చిన రమణి జ్ఞాపకం ఉందా ? రమణికి ప్రేమలో రవంతయినా నమ్మకంలేదు. పట్టి పురుషద్వేషి. ఆడవాళ్లు పూలని, మగవాడు తొట్టితుమ్మెదని వాదించేది. ప్రేమపట్ల విపరీతమైన హేళిక అభిప్రాయాలు ప్రకటించేది.

ప్రేమకోసం ఏత్యాగానికయినా సిద్ధపడతారని నేనంటే—ఆమె పందెం కట్టింది. ఏడాదిపాటు నీచేత కథ రాయించకుండా ఉండగలిగితే నిజంగా ప్రేమకి శక్తి ఉందని అంగీకరిస్తుందట.

రమణితో పందెం గెలిచాను గోపాలం. కాని...' వెక్కివడసాగింది శ్యామల.

'శ్యా...మ...లా' ఆమె తలను తన వడిలోకి తీసుకుని మృదువుగా ఆమె కన్నీలు తుడిచాడు గోపాలం.

'నేను ఓడిపోయాను గోపాలం ... నీ ముందు...నీ ప్రేమముందు ... చిత్తుగా ఓడిపోయాను...'

'ఫరవాలేదు శ్యామలా! నువ్వూ నేనూ యిద్దరంకాదు. మనలో మనకి గెలుపూ ఓటమీ ఏమిటి ?'

'అదికాదు. సంవత్సరంపాటు నిన్నెంత కష్టపెట్టానో తలుచుకుంటే తల బ్రద్దలై పోతోంది. నేను నీచురాలిని గోపాలం. నిన్ను బాధపెట్టాను. తెగ బాధపెట్టాను.'

'ఆవేశపడకు శ్యామలా! జరిగినదానిలో నీనేరం చాలా తక్కువ. అసలు నేను బాధపడవలసినదేం జరిగిందని ?'

'నువ్వు మనిషివికాదు గోపాలం. దేవుడివి. క్షమామూర్తివి.'

'కథల్లోలా మాట్లాడుతున్నావు శ్యామలా!'

'నీ కథలు చదివాక — నాకూ కొంచం మెదడు వికసించింది. ఎంత చక్కగా రాస్తావు గోపాలం!'

గోపాలం ఆశగా ఆమెవంక చూశాడు.

'ఇవాళ నీకు చాలా చక్కని కానుక తెచ్చాను గోపాలం. నేను చేసిన నేరానికి నిష్కృతి...'

శ్యామల వెళ్లి పెద్దప్యాక్ తీసుకు వచ్చింది.

గోపాలం తను తెచ్చిన ప్యాకెట్ విప్ప సాగాడు.

కానుకలు బయట పడ్డాయి.

'చూడు గోపాలం...ఇది ఖరీదైన పేపర్ ప్యాడ్. ఇది మౌంట్ బ్లాక్ ఫౌంటెన్ పెన్ ...వీటిని వినియోగించే అర్హత నీకే ఉంది.'

'థాంక్స్. ఈ ఆర్టిస్‌లో అందం నీకోసం. నీ అందంతో తులతూగగలిగే కానుక—ఎన్ని ఆర్ట్ సెంటర్లు తిరిగినా కనుపించలేదు.'

'నాకు తెలుసు గోపాలం, నీ హృదయం...' అతనికి అతిదగ్గరగా జరిగిందామె. 'నేనంటే నీకంత ప్రేమ.'

జాలిల్లి నవ్వుకున్నాడు—వెర్రి కాకపోతే పెళ్లయి రెండేళ్లయాక యీ ప్రేమ లేమిటి ? సరదాగా దెబ్బలాడు కోకుండా— అని.

(అయిపోయింది) ●


ఆంధ్రపత్రిక

"ప్రమాది" నామ సంవత్సర

పంచాంగం

క్రొత్త సంవత్సరంలో ఉగాది పండుగకు ప్రతి యింటికి పంచాంగము అవసరముంటుంది. చాలా కాలంగా ఆంధ్రపత్రిక పంచాంగము ప్రఖ్యాతి చెందియున్నది.

మా "ప్రమాది" నామ సంవత్సర పంచాంగము త్వరలో వెలువడనున్నది. మీ ప్రతిని మా న్యూస్ ఏజెంటు వద్ద వెంటనే రిజర్వు చేసుకొన కోరుచున్నాము.

వెల: 1 రూపాయి

పోస్టులో పంపుటకు రూ. 2-00

వివరములకు:—

మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు-1.

లేక విజయవాడ-2.